స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15906



# డ్రగ్స్ ఫ్రీ దండి మార్చ్ 2.0 సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన పోలీసులు

### మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరం
### -- డీఎస్పీ శ్రీనివాసరావు
### యువతే మార్పుకు మార్గదర్శకులు
### -- సీఐ జయచంద్ర

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 07

వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ప్రపంచంలోనే అతిపెద్ద మాదక ద్రవ్యాల నిర్మూలన ఉద్యమం దండి మార్చ్ 2.0 సైకిల్ యాత్ర రేణిగుంట మీదుగా కొన సాగింది. ఉమ్మడి 13 జిల్లాలు, 100 నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ రేణిగుంట పోలీసులు యాత్రికులకు ఘన స్వాగతం పలికారు. డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ మిషన్‌కు మద్దతుగా తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు సుమారు 1000 కిలోమీటర్ల మేర నిర్వహిస్తున్న ఈ సైకిల్ యాత్రలో పాల్గొన్న యాత్రికులు తిరుచానూరు రైల్వే స్టేషన్ వద్దకు చేరుకోగా, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర, ఎస్సైలు నాగరాజు, సుధాకర్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించగా, అనంతరం యాత్రికులతో కలిసి కొంత దూరం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరమని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మాత్రమే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సీఐ జయచంద్ర మాట్లాడుతూ, యువతే సమాజ మార్పుకు మార్గదర్శకులని, వారు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువత, సామాజిక సంస్థలు చురుకుగా ముందుకు వచ్చి మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ చేపట్టిన దండి యాత్ర స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కొనసాగుతోంది. డ్రగ్స్ వద్దు బ్రో -- సైకిల్ ముద్దు బ్రో, డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి యెస్ చెప్పండి వంటి నినాదాలతో యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, విద్యార్థులు, యువత, సామాజిక కార్యకర్తలు పాల్గొని మత్తు పదార్థాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందించారు




# వడదెబ్బ తగలకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక గోడ పత్రికలు విడుదల

పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక వడదెబ్బ పై ప్రజలకు ప్రజా ఆరోగ్య సూచనలు ఇవ్వాలని వైద్య సిబ్బంది కి ఆశలకు తెలిపారు సిబ్బంది కి గోడ పత్రికలు పంప్లెట్స్ ఇచ్చి మీ సచివాలయం లో గ్రామాలల్లో అతికించి ప్రజలకు అవగాహనా కల్పించాలని గోడ పత్రికను విడుదల సేశారు తొందరగా వడదెబ్బకు ఎవరు గురి అవుతారంటే శిశువులు చిన్నపిల్లలు గర్భిణీ స్రిలు అరుబైట్ పనిషేసేవారు శారీరకంగా అనారోగ్యం తో ఉన్న వారు గుండె జబ్బులు కలవారు అధిక రక్త పోటు గల వారు గురి అవుతారని ప్రజలకు వివరించండి



ఎటువంటి పరిస్థితి లల్లో కూడా ఉదయం 10 గంటల పైన బైటకు వెళ్ళారాదని సాయంత్రం 5 తరువాత నే వెళ్లాలని తెలిపారు చెప్పులు లేకుండా బైట్ వెళ్ళద్దోని ఇంటి కిటికీలు తలుపులు తెరిచి ఉంచాలని తెలిపారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ గ్రామాల్లో ఎక్కువ గా ఇవ్వాలని తెలిపారు ఎవరికైనా వడ దెబ్బ సోకిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూతలపట్టు కు పంపండని తెలిపారు ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఎం పి హెచ్ ఈ ఓ నరసింహ ప్రసాద్ సూపర్ వైజర్స్ నూర్జహాన్ ధర్మేంద్ర ఎం ఎల్ హెచ్ పి ఎస్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశలు పాల్గొన్నారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేళ మెగా హెల్త్ క్యాంపులు1,300 మందికి సేవలు..

### ఎస్.ఈ.ఐ.ఎల్ ఆధ్వర్యంలో అవగాహన శిబిరాలు

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో మెగా హెల్త్ క్యాంపులు, అవగాహన శిబిరాలు ఘనంగా నిర్వహించారు. సంస్థ సీఎస్ఆర్ భాగస్వామ్య సంస్థలతో కలిసి చేపట్టిన ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 1,300 మందికి పైగా లబ్ధిదారులకు వైద్య సేవలు అందించారు.సామాజిక సంక్షేమం, నివారణ ఆరోగ్య సంరక్షణ, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో ఈ కార్యక్రమాలు నిర్వహించ బడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎస్.ఈ.ఐ.ఎల్ సంస్థ అపోలో టెలిమెడిసిన్ నెట్‌వర్కింగ్ ఫౌండేషన్ సహకారంతో ఎం.పి.యు.పి పైనంపురం పాఠశాలలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించగా, సేవామొబ్ భాగస్వామ్యంతో అనంతవరం గ్రామంలో సామాజిక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.అదేవిధంగా ప్లాన్ ఇండియా సహకారంతో ముత్తుకూరు, టీపీ గూడూరు మండలాల్లోని 24 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ శిబిరాల్లో నివారణ ఆరోగ్య సంరక్షణ, ముందస్తు పరీక్షలు, ఆరోగ్య చైతన్యం పై నిపుణులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జన్మేజయ మహాపాత్ర మాట్లాడుతూ... సమాజంలోని అణగారిన వర్గాలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విశ్వసనీయ భాగస్వామ్య సంస్థలతో కలిసి ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేసి, దీర్ఘకాలిక సామాజిక ప్రభావం సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

# గర్భవతులు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

### కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి నరసమ్మ , పూర్ణలత

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 7



ఐరాల ప్రాథమిక ఆసుపత్రి లో మంగళ వారం ఆసా మీటింగ్ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జి.ఎస్ లక్ష్మీనరసమ్మ వైద్య సిబ్బంది ని ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది, ఈ సందర్భంగా గర్భవతులు, బాలింత తల్లులకు, ఇచ్చేటువంటి సేవలను ఎలా మెరుగ్గా అందించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు , మాతృ శిశు సంరక్షణ సేవలను నిర్విరామంగా సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా డాక్టర్ పిలుపునిచ్చారు. డాక్టర్ పూర్ణ లతా గుండ్లపల్లి ఎఫ్ డి పి లో ప్రజలకు ఎండాకాలం లో వడదెబ్బ దాని యొక్క లక్షణాలు నివారణ పద్ధతులు చికిత్స విధానం ఇంటి దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి సిబ్బందికి వివరించారు అదే విషయాలను గ్రామాలలో ప్రతి ఒక్కరికి తెలుపాలని ఎండలో జరగడం నివారించి రోజువారి కార్యక్రమాలను చేసుకునే విధంగా చూసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఆదిలక్ష్మి సూపర్వైజర్ చిన్నమ్మ ఎం పి హెచ్ ఎస్ మేల్ మునిరత్నం ఎం ఎల్ హెచ్ పి లు ఏ ఎన్ ఎం లు మరియు ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొలక పోలేరమ్మ తల్లి ఉత్సవ విగ్రహ సంప్రోక్షణ వైభవం.

### వైభవంగా చండీయాగం
### పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం





ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగిన చండీయాగం, ప్రత్యేక పూజలుమండలంలోని కృష్ణపట్నం గ్రామంలో వెలసిన మొలక పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు నూతన ఉత్సవ విగ్రహ సంప్రోక్షణ కార్యక్రమం జరిగిన నేపథ్యంలో మంగళవారం ఉదయం వేళ నుంచే దేవస్థానం భక్తులతో కిక్కిరిసింది. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు పుణ్యాహవాచనంతో కొనసాగి, అమ్మవారికి అభిషేకాలు, అర్చనాలంకారాలు విశేషంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన చండీయాగం భక్తుల్లో భక్తి పరవశాన్ని కలిగించింది. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తజనం యాగంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాల నిర్వహణలో దేవస్థానం కమిటీ సభ్యులు, నిర్వాహకులు చురుకుగా వ్యవహరించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేపట్టారు.

# హైస్పీడ్ బోట్ల అక్రమ వేటకు అడ్డుకట్ట

### కృష్ణపట్నం సముద్రంలో ముమ్మర గస్తీ

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం



మండలంలోని కృష్ణపట్నం పోర్టు సముద్రంలో పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కడలూరు ఫిషింగ్ బోట్ల అక్రమ ప్రవేశాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. ఈ మేరకు కోస్టల్ పోలీస్ వింగ్ స్టేట్ ఇన్‌చార్జ్, విశాఖ మెరైన్ ఐజీ గోపీనాథ్ జెట్టి, ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు ఆధ్వర్యంలో కృష్ణపట్నం పోర్టు సముద్రంలో గస్తీ ప్రారంభమైంది. మంగళవారం నుంచి మూడు హైస్పీడ్ గస్తీ బోట్లతో సముద్రంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, బాపట్ల జిల్లాల సముద్ర జలా ల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన బోట్ల అక్రమ ప్రవేశాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు స్వీయ పర్యవేక్షణలో గస్తీ బోట్లలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మెరైన్ పోలీస్, మత్స్యశాఖ, అటవీశాఖ అధికారులతో సమన్వయంతో స ంయుక్త బృందాలుగా గస్తీ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాలిరెడ్డి, సీఐ వెంకటేశ్వర రెడ్డి, ఇందుకూరుపేట ఎస్ఐ నాగార్జున రెడ్డి, మెరైన్ ఎస్ఐ అంజిరెడ్డి ,ఎఫ్డీవోలు శ్రీనివాసరావు, సందీప్ తదితర అధికారులు పాల్గొన్నారు.సముద్రంలో ఇటువంటి గస్తీ చర్యల ద్వారా అక్రమ ప్రవేశాలు, అక్రమ వేట కార్యకలాపాలకు సమర్థంగా అడ్డుకట్ట వేయగలమని అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు తెలిపారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# కో ఆప్షన్ కు మొదటి నామినేషన్ దాఖలు చేసిన శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్.

### మాట ఇస్తే మడమ తిప్పని గొప్ప నాయకులు ఎమ్మెల్యే రామచంద్రనాయక్
### ఎమ్మెల్యే శ్రీ రామచంద్రుడు ఇచ్చిన హామీ తోనే నామినేషన్ దాఖలు
### శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 07



డోర్నకల్ మునిసిపాలిటీ కో-ఆప్షన్ అభ్యర్థులుగా మాజీ కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్ మొదటి నామినేషన్ దాఖలు చేశారు. డోర్నకల్ మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికలలో భాగంగా 8వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి, మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ పత్రాలను ఆ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ నిరంజన్ కు సమర్పించారు. అలాగే మైనార్టీ స్థానం నుంచి మాజీ వార్డ్ మెంబర్ ఎస్ కే ఫర్జానా అఫ్జల్, మరియు ఖాసీం, నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా భాగ్య లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మున్సిపల్ ఎన్నికల పర్యటనలో భాగంగా తమ ఇంటికి వచ్చి కో ఆప్షన్ ఇస్తానని మాట ఇచ్చారని చెప్పారు. ఇచ్చిన హామీ తోనే నామినేషన్ వేసానని చెప్పారు. గత పది ఏళ్ళు కాంగ్రెస్ అధికారంలో లేకున్న పార్టీ కోసం కష్టపడి పనిచేశామన్నరు. ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా వార్డ్ అభివృద్ధి, ప్రజలకు సేవ కార్యక్రమాలు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశామని తెలిపారు. కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ఎమ్మెల్యే ఇచ్చిన హామీతోనే కో ఆప్షన్ సభ్యులకు నామినేషన్ వేశానని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్, పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లవుల హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు రెడ్డబోయిన శంకర్, సౌడం మహేష్,ఎడమ కంటి రవి, ప్రవీణ్ బాబు, పవన్, సంద్రగిరి కృష్ణ మూర్తి, వాజిత్, వెంకటేష్, చొక్కరావు, రాజలి, స్వామి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# అసంపూర్తి పనులు..తీరని ఇబ్బందులు

### ఆలయానికి ఎదురుగా ఉన్న మట్టి,కంకర ను తొలగించి, నిరసన తెలిపిన బిజెపి నాయకులు

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 07



డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో జరుగు తున్న పలు అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మీనారాయణ, విమర్శిం చారు. మంగళవారం డోర్నకల్ పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయనికి ఎదురుగా ఉన్న మ ట్టి, కంకర ను ఆ పార్టీ నాయకులతో కలిసి తొలగించారు. సందర్భంగా వారు మాట్లాడు తూ మున్సిపల్ ఎన్నికల ముందు హడావుడి గా పనులు మంజూరు చేయడంతో కాంట్రాక్టర్ల ఉదాసీనత కారణంగా పనులు నత్తనడకన సాగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నరు. అలాగే అమృత్ పథకం ద్వారా జరిగే పైప్ లైన్ పనులకు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ సంబం ధిత అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు. కార్యక్రమంలో గణేష్ నాయక్, రహమాన్, జానయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# ఎంపీ దగ్గు మళ్ళ ను కలిసిన సోమశేఖర్ నాయుడు

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 7



చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన మోతుకూరి సోమశేఖర్ నాయుడు. ఐరాల పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జై కన్స్ట్రక్షన్ అధినేత చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ను హైదరాబాదులోని నివాసంలో కలవడం జరిగింది, అనంతరం నియోజకవర్గ పరిధిలో కొన్ని విషయాలు గురించి చర్చించడం జరిగింది, అలాగే ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని పార్లమెంటులో ఆమోదించడం విషయ కృషి చేసిన దగ్గుమళ్ళ ప్రసాద్ రావు కి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# పెన్షన్ల పంపిణీలో సర్వర్ ప్రాబ్లం.. పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు

స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 07



డోర్నకల్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ డబ్బుల కోసం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఫినో మిషన్లలో సిగ్నల్ సమస్యల సర్వర్ డౌన్ కావడంతో పింఛన్ పంపిణీలో జాప్యం జరుగుతుందని, సాంకేతిక సమస్యలు పరిష్కారం అయిన వెంటనే పింఛన్లు పంపిణీ చేస్తామని అధికారులు చెప్తున్నారు.దింతో లబ్ధిదారులు పోస్ట్ ఆఫీస్ వద్ద గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తుంది. ఉదయం నుంచి పోస్ట్ ఆఫీస్ వద్ద గంటల తరబడి నిలబడడంతో వృద్ధులు ఎండ తాపానికి తట్టుకోలేకపోతున్నారు. కనీసం తాగునీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయట్లేదని వారు వాపోతున్నారు. వృద్ధులను దివ్యాంగులను దృష్టిలో పెట్టుకొని పింఛన్లను వారి ఇంటి వద్దనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఏపూరి రమణయ్య అధికారులను కోరారు..

# సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

నెల్లూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 7



సీఎం రిలీఫ్ క్రింద తోటపల్లి గూడూరు గ్రామానికి చెందిన ఈ దూరుశైలజకుసర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో రూ 273799చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోణతం రఘుబాబు ప్రధాన కార్యదర్శి మన్నెంజితేంద్ర మాజీ ఎంపీటీసీ మన్నెంమధుసూదన్‌సౌత్ ఆములూరు నీటి సంఘం అధ్యక్షులు గోపాల్ నాయుడు మొగిలిగుంట పోతన తదితరులు పాల్గొన్నారు

## ఎంపీటీసీ తండ్రి పార్థీవ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 07



రేణిగుంట పట్టణ 6వ వార్డు ఎంపీటీసీ సుందర మూర్తి తండ్రి దుర్గాచలం ఆకస్మిక మృతి చెందారు కావున నేడు వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు వైఎస్ఆర్ సీపీ రేణిగుంట పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, జాన్ బాబు, లోహినాథ్, ఇంబనాథన్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# రేణిగుంట పోలీసుల చాకచక్యం

### - బైక్ దొంగకు జైలు శిక్ష

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 07




మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడికి తిరుపతి కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసు వివరాలను రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర వెల్లడించారు. రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా మోటార్ సైకిళ్ల దొంగతనాలు జరుగుతుండటంతో, పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో జనవరి 30వ తేదీన రైల్వే కోడూరు మండలం, అనంతరాజుపేట గ్రామానికి చెందిన కలిశెట్టి సుబ్రమణ్యం అలియాస్ మణి 45అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుడి వద్ద నుండి దొంగతనం చేసిన 11 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, నిందితుడిని తిరుపతిలోని 1వ అదనపు న్యాయ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరుపరచగా, విచారణ అనంతరం నేరం నిరూపితమైంది. దీంతో గౌరవనీయ న్యాయమూర్తి నిందితుడికి మూడు 3 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసును లోతుగా విచారించి, త్వరితగతిన నిందితుడికి శిక్ష పడేలా సాక్ష్యాధారాలను సమర్పించిన రేణిగుంట పోలీస్ స్టేషన్ సిబ్బందిని, అధికారులను జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# నాయుడుపేటకు విచ్చేసిన ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ పాకాటి గౌతమ్.

### ఎస్సీ కమిషన్ కు స్వాగతం పలికిన ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 07.



అధికారిక కార్యక్రమంపై తిరుపతి జిల్లా సులూరుపేట నియోజకవర్గం నాయుడుపేటకి విచ్చేసిన జనసేన నాయకులు మరియు ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ పాకాటి గౌతమ్ రాజ్ కి మరియు డాక్టర్ శ్రీపతి బాబుకి మంగళవారం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.అనంతరం సులూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ జనసేన పార్టీ నాయకులతో కలిసి నాయుడుపేట పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ పాకాటి గౌతమ్, డాక్టర్ శ్రీపతి బాబును కలిసి పూల బొకేను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లోసూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణ రావు,బాలు శెట్టి,జనసేన నాయకులు తదితరులు ఉన్నారు.

# సజావుగా మండల సర్వసభ్య సమావేశం

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

మంగళవారం ఒక గంట ఆలస్యంగా ప్రారంభమై సజావుగా కొనసాగింది .మండలపరిషత్ అధ్యక్షురాలు ఉప్పల స్వర్ణలత ఆధ్వర్యంలో . నిర్వహించిన ఈ సమావేశంలో ఎజెండా అనుసరించి ఎంపీడీవో వెంకటేశ్వరరావు సూచన మేరకు వ్యవసాయ. విద్య వైద్యం పశుసంవర్ధక. గృహనిర్మాణ ఐసిడిఎస్ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ మత్స్య శాఖ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వెలుగు రెవిన్యూ శాఖల పనితీరును జరుగుతున్న పురోగతిని ఆయా శాఖల అధికారులు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారి శిరీష రాణి మాట్లాడుతూ మండలంలో 12900 ఎకరాల లో వరిసాగవుతుందని100%






ఈ పంట నమోదు పూర్తయినట్లు తెలిపారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని యూరియాఎకరాకు మూడు బస్తాలు అందించామన్నారువైద్యశాఖ అధికారులు మాట్లాడుతూ PHCకేంద్రాలలో హెచ్‌పి HPవ్యాక్సిన్ వేస్తున్నట్లు వివరించారు వేసవి జాగ్రత్తలు పాటించాలన్నారుఈ సమావేశంలో ఎంపీడీవో కే వెంకటేశ్వర్రావుజెడ్ పి టి సి శేషమ్మ మండల పరిషత్ ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు జడ్పిటిసి శేషమ్మ ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# నారాయణ హాస్పిటల్ ద్వారా వివిధ రకాల ఉచిత వైద్య సేవలు

## 2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఇంటింటికి ఆరోగ్య సమాచారం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

నారాయణ హాస్పిటల్స్ ద్వారా వివిధ రకాల వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యశాల డాక్టర్లు వంశీ అశోక్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రఖ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని నారాయణ వైద్యశాలలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం





2026 పురస్కరించుకొని గడపగడపకు ఆరోగ్యం నినాదంతో నారాయణ హాస్పిటల్ సిబ్బంది వైద్య కళాశాల బృందం ఇంటింటికి తిరిగి కుటుంబాలలో ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. షుగర్ బిపి ఇతర వ్యాధులకు తత్కాలిక చికిత్సలు జరిపారు ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్ ద్వారా నారాయణ మాతృ సేవా పథకం నారాయణ శిశు సంరక్షణ పథకంతో పిల్లలు ఆరోగ్యం గర్భవతులు బాలింతల సంరక్షణ ఇతర సదుపాయాలు ఆరోగ్యశ్రీ ద్వారా వర్తిస్తాయని తెలిపారు డాక్టర్ నారాయణ స్వగ్రామం కావడంతో ఇక్కడి నుంచి కుటుంబ సర్వే సేకరిస్తున్నట్లు వైద్యులు తెలిపారు

# వేము ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు బంగారు పథకాలు

పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

పూతలపట్టు సమీపన గల వేము ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థులు జె ఎన్ టి యు ఏ అనంతపురంలో నిర్వహించిన 15వ స్నాత కోత్సవంలో అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన బంగారు పథకాలను అందుకున్నారు. సి.ఎస్.ఈ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగానికి చెందిన ఎం.రూప(హెచ్. టి నెంబర్:214 ఎం ఐ ఏ3132) గారు 86.42 శాతం మార్కులతో అకాడమీకి టాపర్ గా నిలిచి తమ విద్యా ప్రతిభకు గాను బంగారు బతకాని అందుకున్నారు. అదేవిధంగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన జీ.పావని( హెచ్. టి నెంబర్:214 ఎం ఐ ఏ0330) గారు 85.92 శాతం మార్కులతో అకాడమిక్ టాపర్




గా నిలిచి తమ విద్యా ప్రతి ఒక్కసాను బంగారు బతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ డా. నవీన్ కిలారి గారు, చైర్మన్ డా. చంద్రశేఖర్ నాయుడు గారు విద్యార్థులను అభినందిస్తూ వారి కృషి పట్టుదల క్రమశిక్షణ మరి యు నిబద్ధత ఈ విజయాలకు పునాది అని పేర్కొన్నారు. విద్యా ర్థులు సాధించిన ఈ విజయాలు సంస్థ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. అలాగే సంబంధిత విభాగాధి పతులు (హెచ్.ఓ.డిలు) అ ధ్యాపకులు, విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ ఈ విజయాల వెనుక ఉన్న నిరంతర శ్రమ, మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రులు ప్రోత్సాహం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహ ంతో విద్యార్థులు భవిష్యత్తులో మరి న్ని ఉన్న త లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిస్తూ వారి భవిష్యత్ కార్యా చర ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయంతో వేము ఇంజనీ రింగ్ కాలేజీకి మరింత కీర్తి ప్రతిష్టలు చేకూరినట్లు కాలేజ్ యాజ మాన్యం వెల్లడించింది.

# డ్రగ్స్,గంజాయి కి వ్యతిరేకంగా పోలీస్ శాఖ ఈగల్ టీం సమన్వయంతో యువతకు అవగాహన.

### నాయుడుపేటకు చేరిన అవగాహన సైకిల్ ర్యాలీ.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 07



సైకిల్ ర్యాలీకి సాదర స్వాగతం చెప్పిన నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, పట్టణ సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై బ్రహ్మనాయుడు ,ఆదిలక్ష్మి.తిరుపతి జిల్లా నాయుడుపేట లో మార్చ్ 2.0 ఆంధ్రప్రదేశ్ మిషన్ లో భాగంగా సైకిల్ ర్యాలీకి సాదర స్వాగతం చెప్పిన నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, పట్టణ సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై బ్రహ్మనాయుడు ,ఆదిలక్ష్మి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కలలు కన్నా స్వరాజ్య నిర్మాణ స్థాపనకై పోలీస్ శాఖ సమన్వయంతో దండి మార్చ్ 2.0 ఆంధ్రప్రదేశ్ మిషన్ లో భాగంగా సైకిల్ యాత్రకు నాయుడుపేట పట్టణ సీఐ వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. నాయుడుపేట డిగ్రీ కాలేజీలో యువతకు అవగాహన సదస్సు నిర్వహించిన పట్టణ సీఐ వెంకటేశ్వర్లు, విద్యార్థులు ర్యాలీతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల ప్రభావంతో చాలా దేశాల చిన్న భిన్నమయ్యాయని యువత మత్తుకు బానిసలు కాకూడదని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం కలలు కన్నా అభివృద్ధి భారత దేశం నిర్మించే లక్ష్యంతో పౌరుల్లో దేశభక్తి నింపుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈ యాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. తిరుపతి నుండి విశాఖపట్నం వరకు సైకిల్ ర్యాలీ కొనసాగుతుందని.. 17 రోజులు పాటు 13 జిల్లాల మీదుగా 1000 కిలోమీటర్ల మేర ఈసైకిల్ యాత్ర కొనసాగుతుందని తెలిపారు.నిన్న తిరుపతి జిల్లా ఎస్పీ ర్యాలీని ప్రారంభించారని నేడు రెండో రోజు నాయుడుపేటకు చేరిందని తెలిపారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర సమరంలో చేపట్టిన విధంగా డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు దండి మార్చ్ 2.0 సైకిల్ ర్యాలీ ప్రారంభమైందిని ఆయన పేర్కొన్నారు.

# ఆర్టీసీలో దివ్యాంగుల శక్తి బస్సు పాసులు మేళా.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 07.



తిరుపతి జిల్లా నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ బస్సు పాస్ కౌంటర్ నందు సూళ్లూరుపేట డిపో మేనేజర్ డి,కళ ఆదేశాల మేరకు దివ్యాంగశక్తి బస్సు పాసులు మేళ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బస్సు పాస్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు,రోటరీ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్ పాల్గొని అర్హులైన అంద రికీ దివ్యాంగశక్తి బస్సు పాసులు ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన"దివ్యాంగుల శక్తి"వారికి భరోసావిద్య, వైద్యం లేదా ఉద్యోగ రీత్యా బయటకు వెళ్లే దివ్యాంగులకు రవాణా ఖర్చులు భారం కాకుండా ఈ పాస్ అండగా ఉంటుంది.తీవ్ర వైకల్యం ఉన్నవారికి తోడుగా వచ్చే సహాయకుడికి (తోడు )కూడా టికెట్ ధరలో రాయితీ లభిస్తుంది. శారీరక లోపం వారి గమ్యానికి అడ్డుకాకూడదని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించారన్నారు.మన దివ్యాంగ సోదరుల ముఖంలో ఈరోజు కనిపిస్తున్న ఈ చిరునవ్వే..ఈ పథకం విజయానికి సాక్ష్యం మని ఈ పథకానుకు అర్హులైన ప్రతి దివ్యాంగులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో దివ్యాంగు లు,వారు సహాయకులు పాల్గొనడం జరిగింది.వారికి నిర్వాహకులు మజ్జిగ ప్యాకెట్లు వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.

# నైనప్ప నారాయణ జ్ఞాపకార్థంతో మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 07.




తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఆర్.టి.సి బస్టాండ్ వద్ద మంగళవారం నైనప్పగారి నారాయణ రావు జ్ఞాప కార్థంతో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహదర్తి తీర్చేందుకు, ప్రయాణికులకు కూడా ఉపయోగపడేందుకు చలివేంద్రాను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్.టి.సి.డి యం.డి .కళా నాయుడుపేట ప్రభుత్వ వైద్యలు అమర్ నాథ్,ఏవీకుమార్,బాబీ,శివప్రదీప్,ప్రసాద్ ,పెంచలయ్య, వేంకటేశ్వర్లు,చిట్టిబాబు,సురేంద్ర, పసల చంద్ర,శ్రీనివాసులు, తదితరాలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

మనుబోలు, స్వర్ణసాగరం:




రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఆర్ఐ అరుణ్ తేజ్ పేర్కొన్నారు. మంగళవారం మనుబోలు మండలం అక్కంపేట సచివాలయంలో వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రెవిన్యూ సమస్యలు గ్రామంలో అర్జీలు స్వీకరించి తమ పరిధిలో ఉంటే పరిష్కరించడమేనని పరిధి కాకుండా ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడమని అన్నారు. వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు గ్రామ నాయకులు మైనారిటీ నేత షేక్ అమీర్ భాష, నీటి సంఘం అధ్యక్షులు కోదండరామిరెడ్డి,ఆంజనేయులు, రైతులు విఆర్ఓ మురళి తదితరులు పాల్గొన్నారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/15905



# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలోని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పరుగుల జీవితములో శారీరక శ్రమ తగ్గడం ఆహార కల్తీలు ఎక్కువ అవడం, మానసిక ఒత్తిడి పెరగడం, వాతావరణ కాలుష్యం పెరిగిపోవడం, రేడియేషన్ ప్రభావం అధికం అవడం, దుర్వ్యసనాలకు అలవాటు పడడం మరియు అడవులు అంతం అవడంతో మానవునికి అందవలసినటువంటి స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన నీరు స్వచ్ఛమైన ఆహారము తగినంత శ్రమ లేకపోవడం కారణంగా జబ్బులు విపరీతంగా పెరిగిపోవడం జరుగుతున్నాయని, జబ్బులు వచ్చిన తరువాత హాస్పిటల్ చుట్టూ తిరిగి ప్రాణాలు కోల్పోవడం, అనారోగ్యకరమైనటువంటి సమాజంతో నేటి ప్రపంచము నిండి ఉంటుందన్నారు..జబ్బులు రాకుండా నియంత్రించుకోవాలంటే ఆరోగ్య సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించాలి . శారీరక శ్రమ కొరకు తగినంత వ్యాయామం గాని యోగా గాని ప్రతినిత్యం ఉండాలి, మంచి



పోషకాహారము సేంద్రియ ఎరువులతో కూడినటువంటి ఆహార పదార్థాలు పండించుకోవడం విరివిగా చెట్లు నాటి స్వచ్ఛమైన గాలి లభించేటట్లు చేసుకోవడం, చెడు వ్యసనాలైనటువంటి మద్యపానము, ధూమపానము, గంజాయి తదితర వ్యసనాలకు లోను కాకుండా వాతావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మరియు మొబైల్ వాడకాన్ని ఎంత వీలైతే అంత తగ్గించుకోవడం అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం మంచి స్నేహితులతో గడపడము మంచి విషయాలను తెలుసుకుని పదిమందికి సహాయపడేటట్లు బ్రతకడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకున్నట్లయితే ప్రతి ఒక్కరూ జబ్బులకు లోను కాకుండా ఆరోగవంతమైన జీవితాన్ని ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోగలరని ఈ విషయాలను ప్రజలలో విరివిగా తెలియజేసి అందరినీ చైతన్యవంతులు చేసి ఆరోగ్యవంతులుగా చేయాలని తెలపడం అయినది.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఎంఎల్ హెచ్పి లు పాల్గొనడం జరిగినది వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు

# అమరావతికి చట్టబద్ధత...
# ఆంధ్రావని అభివృద్ధికి కొత్త దిక్సూచి,

## గెజిట్ నోటిఫికేషన్‌తో రాజధాని వివాదానికి ముగింపు

-- అభివృద్ధికి బాటలు విస్తృతం

అర్చనలు నిర్వహించిన నేతలు, ప్రజల్లో ఆనందం వెల్లివిరింపు,

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అమరావతి మళ్లీ కేంద్రబిందువుగా మారబోతోందని, రాజధానికి చట్టబద్ధత లభించడం రాష్ట్ర భవిష్యత్తుకు శుభపరిణామమని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డా. జి. దశరథాచారి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి తెలిపారు.మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని 8వ వార్డు



పరిధిలో ముత్తరాశి వారి పాలెంలో ఉన్న శ్రీ శ్రీ కరిమారియమ్మ దేవస్థానంలో అమరావతి రాజధాని గెజిట్ నోటిఫికేషన్ ప్రతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రాజధాని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో అనిశ్చితిలో ఉన్న అమరావతి భవిష్యత్తుకు ఇప్పుడు స్పష్టత వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు--2026"కు లోక్‌సభ, రాజ్యసభల ఆమోదం లభించడం, అనంతరం రాష్ట్రపతి సంతకం చేయడంతో అమరావతికి చట్టబద్ధ రక్షణ లభించిందని తెలిపారు.కేంద్ర న్యాయశాఖ విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం, 2024 జూన్ 2 నుంచి అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక రాజధానిగా గుర్తింపు పొందిందని వెల్లడించారు. సీఆర్‌డీఏ పరిధిలోని ప్రాంతాలన్నీ రాజధాని పరిధిలోకి వస్తాయని, ఇది రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రజల దీర్ఘకాల ఆకాంక్ష నెరవేరినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ప్రక్రియలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఎం. ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ చైర్మన్ డి.వి. నారాయణ, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, చిల్లకూరు మణి, చంద్రకళ, కృష్ణమూర్తి, శివారెడ్డి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ తరగతి విద్యార్థి భార్గవ్‌కు సత్కారం సైకిల్ బహుమతి...

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 07



కనిగిరి పట్టణంలోని ఐడియల్ కంప్యూటర్స్‌లో ఆనందకర వాతావరణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థి భార్గవ్ కంప్యూటర్ విద్యలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా సంస్థ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అతనిని అభినందిస్తూ సైకిల్‌ను బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఇలాంటి ప్రతిభ చూపడం గొప్ప విషయం అని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విద్యార్థులు ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, ఇతర విద్యార్థులు భార్గవ్‌ను అభినందించి, అతని విజయాన్ని ప్రశంసించారు. అలాగే భార్గవ్ తల్లిదండ్రులు తమ కుమారుడు సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ, మరింతగా చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రేరణనిచ్చిందన్నారు.

# ట్రాఫిక్ పై పటిష్ట చర్యలు చేపడుతున్నాం.

-దుకాణాల ఎదుట పార్కింగ్ చేసే సమయంలో నిబంధనలు పాటించాలి.

-ఎస్ఐ భాను ప్రసన్న.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్07.



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ భాను ప్రసన్న పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలో దుకాణాల ఎదుట ద్విచక్ర వాహన దారులు ట్రాఫిక్‌కు ఇబ్బందులేకుండా పార్కింగ్ చేసుకోవాలని దుకాణదారులకు ఎస్ఐ భానుప్రసన్న సూచించారు.ద్విచక్ర వాహనదారులు దుకాణాలు ఎదుట పార్కింగ్ చేసే సమయంలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.అంతేకాకుండా పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణకు ఇటు ప్రజలు అటు వాహనదారులు మరియు దుకాణాదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ భానుప్రసన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# టిడిపి నాయకుడు వల్లేరి మధుసూదన్ నాయుడు 55వ జన్మదిన వేడుకలు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 7





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రండ్ల పల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ నాయకులు వల్లేరు మధుసూదన్ నాయుడు 55 వ జన్మదిన వేడుకలు మంగళవారం ఎన్ పి ఎస్ కాలనీ వారి స్వగృహం నందు మండల తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ధరణి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అభిమానులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఎర్రండ్లపల్లి గ్రామస్తులకు పంపిణీ చేశారు రియల్ ఎస్టేట్ మధుసూదన నాయుడుకు మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు సాలవుల కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మధుసూదనాయుడు దంపతుల ఆధ్వర్యంలో ఎర్రాడ్లపల్లి గ్రామస్తులకు మండలంలోని నిరుపేదలకు చీరలు పంచలు దుస్తులు పంపిణీ చేశారు మధుసూదనాయుడు దంపతులను ఎన్ పి జయప్రకాష్ నాయుడు ధరణి ప్రసాద్ ఎర్రండ్లపల్లి గ్రామస్తులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు, సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, ఎన్ఆర్ఐ కళ్యాణ్, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు మాధవరాయుడు, ప్రకాష్ నాయుడు, చెన్నకేశవ, హరి నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ సూరి నాయుడు,కొండేటి శివ, త్రివేణి, శరత్ నాయుడు, జనసేన పార్టీ నాయకుడు కుమార్, ఎర్రండ్లపల్లి గ్రామస్తులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాఠశాలకు శాస్త్రవేత్తల ఫోటోలు వితరణ

స్వర్ణ సాగరం బుచ్చి నాయుడు కండ్రిగ



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు షణ్ముగం అసాధారణ కృషి చేసి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా సుమారు 5000 రూపాయలు విలువచేసే100 శాస్త్రవేత్తలఫోటోలను, వితరణగా మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణయ్య అందజేశారు. ఈ ఫోటోలు శాస్త్ర రంగంలో ప్రసిద్ధ వ్యక్తులు, ఆవిష్కరణలు, శాస్త్రీయ సంఘటనలను ప్రతిబింబిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ ఆసక్తిని పెంచుతాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణయ్య సైన్స్ ఉపాధ్యాయుడు షణ్ముగం హృదయపూర్వకంగా అభినందించారు. ఉపాధ్యాయుల వల్లే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతమవుతుంది. దాతృత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం పాఠశాలలో ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు.వృత్తిపరమైన బాధ్యతలతో పాటు విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ, ఇలాంటి స్ఫూర్తిదాయక చర్యలు చేస్తూ వస్తున్నారు అని తెలిపారు. ఈ సంఘటన జిల్లా విద్యా వ్యవస్థలో సానుకూల సందేశాన్ని చేరవేస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేవే సందేశం... కోలా వెంకటేశ్వరరావు జన్మదినాన అన్నదానం ఘనంగా,

-సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

- పలువురు ప్రముఖుల అభినందనలు,

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,



సమాజ సేవకు అంకితభావంతో ముం దుండే సేవాకార్యకర్త కోలా వెంకటేశ్వరరావు 46వ జన్మదినాన్ని పురస్కరించుకుని సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు. పట్టణంలోని పీవీ రోడ్డులో ఉన్న సంస్థ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఈ కా ర్యక్రమానికి ప్రజలు విశేషంగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా కోలా వెంకటేశ్వరరావును పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జన్మదినశుభా కాంక్షలు తెలిపారు. సమాజానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న ఆయన సేవాభావాన్ని కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎం.జి. బాలాజీ, డాక్టర్ మోహన్ కుమార్, కోలా సంగీతరావు, అనిల్ కుమార్, మురళి నాయుడు, వెంకట్ రెడ్డి, షరీఫ్, వెంకటరమణ, సంద్ర జ్యోతి, విజయలక్ష్మి, వరలక్ష్మి, షాహీన్, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాధాకృష్ణ క్షమాపణ చెప్పాలి - దద్దాల

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 07




ఆంధ్రజ్యోతి లో కొత్తపలుకు పేరుతో ఏబీఎన్ రాధాకృష్ణ అత్యంత దిగజారి వైఎస్సార్సీపీ నేతలు, నాయకుల కుటుంబ సభ్యులు వారి భార్యలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా,బాధాకరం ఉన్నాయని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయం నుండి మాట్లాడుతూ ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలపై దిగజారి వ్యాఖ్యలు చేయించడం దుర్మార్గమన్నారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్లాన్-బి గా మావిగన్(మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు ) 110 కి.మీ కారిడార్ ను రాజధాని ప్రాంతగా ప్రకటించాలని ప్రతిపాదించిన తరువాత కూటమి నేతల అవినీతి కోటలు బద్దలవుతున్నాయని చెప్పారు.ఆ భయంతోనే ఎల్లో మీడియా నీచంగా వ్యక్తిత్వ హననానికి దిగుతోందని మండిపడ్డారు. రాష్ట్ర రాజధానిపై ప్లాన్-బీగా జగన్ గారు ప్రతిపాదించిన మావిగన్ పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతోందని, ఇది చూసి ఓర్వలేక ప్రజల దృష్టి మళ్లించాలని కోట్లాది రూపాయిలు ఖర్చు చేసి సోషల్ మీడియా లో నెగటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారన్నారు.మహిళల గురించి ాదీచీ రాధాకృష్ణ తప్పుగా మాట్లాడాడు. అతని మాటల్ని ఖండించాల్సింది పోయి సీఎం చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ట్వీట్స్‌తో వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని మహిళలంటే కూటమి నేతలకు ఎంత గౌరవమో ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అర్థమైందన్నారు.మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదని,జర్నలిజం ముసుగులో ఇలాంటి అక్షర వ్యభిచారం చేయొద్దు అని కోరారు.ఏబీఎన్ రాధాకృష్ణ ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని, మహిళలపై తప్పుడు రాతలు రాసినందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలని దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో ఉన్న రామాంజులు నాయుడుకు పరామర్శ... గాలి మురళి నాయుడు ధైర్యం,

**కష్టకాలంలో పార్టీకి సేవ చేసిన నేతలకు గుర్తింపు అవసరం**

**త్వరగా కోలుకుని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్ష,**

స్వర్ణసాగరం -తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కేవీబీ పురం మాజీ మండల పార్టీ అధ్యక్షులు బీసా బత్తిన రామాంజులు నాయుడు అనారోగ్యంతో ఇటీవల అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం స్వగ్రామమైన ఎంఏ రాజుల కండ్రిగకు చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న తొట్టంబేడు మండల మాజీ పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, కర్లపూడి ఆయకట్టు అధ్యక్షులు చీళ్ల వెంకట మునిరెడ్డి కలిసి రామాంజులు నాయుడు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ, పార్టీ కష్టకాలంలో కలిసి పనిచేసి అధికారంలోకి తీసుకువచ్చిన నాయకులు, కార్యకర్తలను మరువకూడదన్నారు. ప్రస్తుతం పార్టీ దూరం పెట్టినంత మాత్రాన ప్రజల మధ్య తిరిగి కార్యకర్తలను కాపాడుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత అని స్పష్టం చేశారు.ఇటీవల పార్టీలు మారి వచ్చిన నాయకులకు అధిక ప్రాధాన్యం లభిస్తుండగా, దీర్ఘకాలంగా శ్రమించిన వారికి తగిన గుర్తింపు లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కష్టానికి తప్పక ఫలితం దక్కుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.రామాంజులు నాయుడు త్వరగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలో సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆశీస్సులు ఆయనపై ఉండాలని కోరారు.

## సామాన్య కార్యకర్త బత్తిన ప్రమీలకు దక్కిన అరుదైన గౌరవం

**ప్రసిద్ధి చెందిన ద్వారకా తిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియామకం కృతజ్ఞతలు తెలిపిన ప్రమీల**

స్వర్ణసాగరం వాకాడు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి) శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా గూడూరు నియోజకవర్గానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బత్తిన ప్రమీల నియమితులయ్యారు దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , ముఖ్యమంత్రి





నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సామాన్య కార్యకర్తలకు సైతం సముచిత గుర్తింపు లభిస్తుందని మరోసారి నిరూపితమైందని నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా బత్తిన ప్రమీల మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన గూడూరు శాసన సభ్యులు పాశం సునిల్ కుమార్ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,లోకేష్ బాబు, సీనియర్ నాయకులు గంగా ప్రసాద్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తన వంతు కృషి చేస్తానని, ఆలయ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తానని ఆమె ఈసందర్భంగా తెలిపారు.భక్తుల సేవయేలక్ష్యంగాముందుకు సాగుతానని ఆమె ధీమావ్యక్తం చేసారు. ఈ నియామకానికి సహకరించిన వాకాడు మండల నాయకులకు పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రమీల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గంగవరం స్పెషల్ ఆఫీసర్‌గా రజనీ బాధ్యతల స్వీకారం

**అభినందించిన పాట నీటి సంఘాల ఉపాధ్యక్షులు సింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు..**



కోవూరు, స్వర్ణ సాగరం,ఏప్రిల్ 7:

గంగవరం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధి కారిగా మండల వ్యవసాయ అధికారి శ్రీమతి టి. రజనీ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆమె ఈ బాధ్యతల ను స్వీకరించారు. ఈ సందర్భంగా గంగవరం గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు శింగారెడ్డి లక్ష్మీ నరసారెడ్డి మరియు ఇతర నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి అభినందన లు తెలిపారు.?గ్రామ అభివృద్ధికి, ప్రజా సమ స్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా రజనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలువలు కుప్పకూలుతున్నాయి... శ్రీకాళహస్తిలో మురుగు ముప్పు!

**నాలుగు రోజులుగా శుభ్రత లేక దుర్వాసన భయం**

**- దోమల పెరుగుదలతో ప్రజల్లో ఆందోళన**

**పన్నులు వసూలు చేస్తూ సేవలు నిర్లక్ష్యం చేస్తున్న మున్సిపాలిటీపై విమర్శలు,**

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,





శ్రీకాళహస్తి పట్టణంలో కాలువల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. పట్టణంలోని పలు వార్డుల్లో కాలువలు చెత్తతో నిండిపోవడంతో మురుగునీటి ప్రవాహం పూర్తిగా ఆగిపోయే స్థితికి చేరుకుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, గోనె సంచులు, గృహ వ్యర్థాలు పేరుకుపోవడంతో కాలువలు మూసుకుపోయి, మురుగునీరు రహదారులపైకి ఎగసిపడుతున్న దృశ్యాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.ముఖ్యంగా ముత్తరాశి వారి పాలెం, పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. కాలువల్లో నీరు నిల్వ ఉండిపోవడంతో దుర్వాసన వ్యాపించి, చుట్టుపక్కల నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల పెరుగుదల అధికమవడంతో డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.గత నాలుగు రోజులుగా మున్సిపల్ సిబ్బంది కాలువల శుభ్రతపై కనీస చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. సాధారణంగా ప్రతి రోజు శుభ్రం చేయాల్సిన కాలువలు నిర్లక్ష్యానికి గురవడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఇప్పటికే పలువురు జ్వరం, చర్మ వ్యాధులతో బాధపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఒకవైపు మున్సిపాలిటీ ఆస్తి పన్ను, నీటి పన్నులు, ఇతర రుసుములు క్రమంగా వసూలు చేస్తుండగా, మరోవైపు ప్రజలకు అందించాల్సిన ప్రాథమిక సేవలను విస్మరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. “పన్నులు మాత్రం తీసుకుంటారు... కానీ కాలువలు శుభ్రం చేయడం మరిచిపోతున్నారు” అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే పెద్దఎత్తున ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కాలువలను శుభ్రపరచడం, చెత్త తొలగించడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం అత్యవసరమని సూచిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి అత్యవసర చర్యలు తీసుకోవాలని, ప్రతి వార్డులో ప్రత్యేక బృందాలను నియమించి కాలువలను పూర్తిగా శుభ్రం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కాపాడటం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యం,

**హక్కుల పరిరక్షణకు కట్టుబడి పని చేస్తా -- ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు సత్తు అంకయ్య**

**శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్‌లో ఘన స్వాగతం, సన్మానం,**

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,



న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు సత్తు అంకయ్య స్పష్టం చేశారు. మంగళవారం ఆయన శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించగా, సంఘం అధ్యక్షుడు ఆరంభాకం మునిప్రసాద్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు .అనంతరం జరిగిన సమావేశంలో అంకయ్య మాట్లాడుతూ, న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కోసం తాను కట్టుబడి పనిచేస్తానన్నారు. వెల్ఫేర్ ఫండ్, హెల్త్ ఇన్సూరెన్స్, డెత్ బెనిఫిట్స్, వాలంటరీ రిటైర్మెంట్ వంటి కీలక అంశాలపై సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.న్యాయవాదులు ఐక్యంగా ఉంటేనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు. సమస్యలు ఏవైనా ఉన్నా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని సూచిస్తూ, ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి అఖండ విజయంతో గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.సమావేశం అనంతరం శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తు అంకయ్యను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆరంభాకం ముని ప్రసాద్, ఉపాధ్యక్షులు కాకి చిన్న అంకయ్య, మునిశేఖర్, దేవి, మీర్జావలి, రాజేష్ రాయల్, సీనియర్ న్యాయవాదులు బీవీ చలమయ్య, పీవీ వెంకటాచలపతి, కన్నలి ప్రభాకర్ రెడ్డి, భక్తవత్సల నాయుడు, లోకనాథ్ రెడ్డి, మాజీ ఏపీపీ వీర రాఘవరెడ్డి, పార్థసారథి, దుష్యంత్ బాబు, మహిళా న్యాయవాదులు భీమేశ్వరి, ప్రజ్ఞ శ్రీతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు క్యూబా కు అండగా రేణిగుంట సిపిఎం విరాళాలు సేకరణ

**క్యూబాకు అండగా నిలబడదాం**

**- సంఘీభావ నిధి పంపుదాం**

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 07





సోషలిస్టు దేశమైన క్యూబాకు సంఘీభావ నిధి పంపించి అండగా నిలబడదాం అని క్యూబా కు అండగా రేణిగుంట వినాయక నగర్ పరిధిలో ఇంటింటికి తిరిగి కరపత్రం ఇచ్చి విరాళాలు సేకరణ సిపిఎం పార్టీ రేణిగుంట కార్యదర్శి కె. ఈశ్వరమ్మ నాయకత్వంలో హరినాథ్, మునిస్వామి కలసి సోమవారం నాడు హుండీ పట్టుకొని ఒక గంట సేపు తిరిగితే 1,607రూ. ప్రజల నుండి విరాళాలు వచ్చిందని పత్రికా ప్రకటన ద్వారా పార్టీ కార్యదర్శి కె. ఈశ్వరమ్మ తెలిపారు. రేపు కూడా విరాళాలు సేకరణ చేసి క్యూబా సంఘీభావం నిధి రేణిగుంట సిపిఎం పార్టీ ద్వారా పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా నుంచి తీవ్రమైన ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కొంటున్న క్యూబాకు విరాళాలిచ్చి, సంఘీభావం ప్రకటించి, అండగా నిలబడాలని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ ప్రజలకు పిలుపునిచ్చిందనీ తెలిపారు. కేవలం కోటి జనాభా కలిగిన చిన్న దేశం క్యూబా తనకు లొంగడం లేదని కక్షగట్టి ఆరు దశాబ్దాలుగా కత్తులు దూస్తోంది అమెరికా. ఇరాన్ తర్వాత క్యూబాపైనే దాడి అని బెదిరిస్తోంది. అమెరికా ప్రభుత్వం క్యూబా విప్లవయోధుడు ఫైడల్ కాస్ట్రోను చంపడానికి 638 సార్లు కుట్ర చేసి విఫలమైంది. బొలీవియాలో చేగువేరా, చిలీలో అలెండీ, ఇరాక్‌లో సద్దాం హుస్సేన్, లిబియాలో గడాఫీలను చంపింది. ఆఫ్ఘనిస్తాన్‌ను సర్వనాశనం చేసింది. ఇటీవల వెనుజులా అధ్యక్షుడు మదురో దంపతులను ఎత్తుకుపోయింది. ఇప్పుడు ఇజ్రాయిల్‌తో కలసి ఇరాన్‌పై యుద్ధం చేస్తోంది.వారి సుప్రీం లీడర్ ఖొమైనీని హత్య చేసింది.త్వరలో గ్రీన్‌లాండ్, లెబనాన్‌పై యుద్ధం అంటోంది. ఇరాన్ యుద్ధం తర్వాత సోషలిస్టు క్యూబాను స్వాధీనం చేసుకుంటామని బరితెగించి ప్రకటించింది. ఆయా దేశాలకు అణ్వాయుధాలు,టెర్రరిస్టులు, మాదకద్రవ్యాల ముద్రలు వేసి ప్రపంచాన్ని నమ్మబలికించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ దుర్మార్గం వెనుక ఆయిల్ సంపదను, సహజ వనరులను స్వాధీనం చేసుకోవడమే అసలు రహస్యం. కాస్ట్రో నాయకత్వంలో చిన్న కరేబియన్ దేశం సోషలిస్టు క్యూబా అనేక విజయాలు సాధించింది. విద్య, వైద్య రంగాల్లో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. అమెరికా సామ్రాజ్యవాద దురహంకారానికి, హెచ్చరికలకు తలవంచ లేదు. స్వాభిమానంతో ధైర్యంగా తన సార్వభౌమాధి కారాన్ని కాపాడుకుంటూ వస్తోంది. అలీనోద్యమానికి భారతదేశంతో కలిసి నాయకత్వం వహించింది. మన దేశానికి నమ్మకమైన మిత్రదేశంగా ఉంది. ప్రపంచంలో ఏ దేశానికి కష్టమొచ్చినా ఆ చిన్న దేశం నుంచి వందల సంఖ్యలో డాక్టర్లు వెళ్ళి సేవలందించారు. కరోనా సమయంలో అనేక దేశాలకు వైద్యసేవలు, వ్యాక్సిన్లు అందించింది. అటువంటి పరోపకారి క్యూబాపై అమెరికా ఆంక్షలు పెట్టి లొంగదీసుకోవాలని విఫలయత్నం చేస్తోంది. ఇపుడు వెనుజులా, రష్యా, మెక్సికోల నుంచి క్యూబాకు వచ్చే చమురును అడ్డుకుంటోంది. ఫలితంగా క్యూబాను ప్రస్తుతం చీకటి అలుముకుంది. ఆసుపత్రుల్లో వైద్య సేవలకు, శస్త్ర చికిత్సలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న క్యూబాకు సహాయం అందించడం, ఆదుకోవడం మనందరి మానవతా కర్తవ్యం. ప్రపంచానికే సాయం చేసిన చేతులకు కష్టకాలంలో స్నేహహస్తం అందించడం, సాయం చేయడం మన ధర్మం. ఒక దేశం కష్టాల్లో ఉంటే ఆదుకోవడం మన బాధ్యత అన్నారు. అమెరికా వల్ల కష్టాల్లో ఉన్న క్యూబా కోసం మనం నిలబడితే మానవత్వం నిలబడుతుంది. తలవంచని క్యూబా ఊపిరి నిలుస్తుంది. ఆక్సిజన్ అందక గిలగిలలాడుతున్న పసి ప్రాణాలు నిలబడతాయి. చేతనైన సాయం చేద్దాం. మానవాభివృద్ధిలో ప్రపంచానికే ఆదర్శంగా ఉన్న క్యూబాకు అండగా నిలుద్దాం. అమెరికా దుశ్చర్యలను నిరసిద్దాం.క్యూబా సంఘీభావ నిధికి విరాళాలివ్వాలని రేణిగుంట ప్రజలకు సిపిఎం పార్టీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.